

# హాస్య వల్లరి



## నెలనెలా నవ్వుల పండగ

## మల్లాది వెంకటకృష్ణమూర్తి స్పెషల్



**వీరాంజనేయులు** పిల్లలు రోజూ టి.వి.లో వచ్చే ప్రకటనలు చూసి చూసి తమ తండ్రిని వాషింగ్ మెషీన్, కలర్ టి.వి., వేక్యూమ్ క్లీనర్, ఫ్రిజ్ లాంటివి కొనిపెట్టమని వేధించుకు తినసాగారు. ప్రభుత్వోద్యోగి అయిన అతనకి వచ్చే జీతం ఆ కోరికలు తీర్చడానికి చాలదు కాబట్టి, దైవ భక్తికల అతను ఓ ఏకాదశినాడు తమ ఇంటి టెర్రస్ మీద పట్టుబట్ట కట్టుకుని కూర్చుని శివుడికోసం తపస్సు చేయడం ఆరంభించాడు. అలా కొన్ని వందల ఏకాదశులు అయ్యాక, ఓ ఏకాదశినాడు వీరాంజనేయులు భక్తికి మెచ్చి శివుడు ప్రత్యక్షమయ్యాడు. "వత్సా! ఏమి నీకోరిక" అడిగాడు పరమశివుడు.

"నేను ధనంకోరి నీ తపస్సు చేశాను . ఇంత ఆలశ్యంగా ప్రత్యక్షం అయ్యావేం స్వామీ?" అడిగాడు వీరాంజనేయులు.

"కోటి సంవత్సరాలు నాకు ఓ క్షణంతో సమానం భక్తా!"

"అలాగా స్వామీ? అయితే కోటిరూపాయలు నీకు ఎంతకి సమానం?" అడిగాడు వీరాంజనేయులు ఆఆలోచించి.

"ఓ నయాపైసా తో సమానం.."

సమాధానం ఇచ్చాడు శివుడు.

"అలా ఐతే నాకో పది పైసలు కోరి తపస్సు చేశాను. ఆ వరం ప్రసాదించు స్వామీ.." వేడుకున్నాడు వీరాంజనేయులు.

"అలాగే! పది క్షణాల తర్వాత నీకు అవి లభిస్తాయి.."అని వరం ఇచ్చి శివుడు మాయం అయ్యాడు..!!

***

## చౌచౌ... ఏరుకొచ్చిన నవ్వులు

డబ్బుగల వాళ్ళ పిల్ల, ఎర్రగా బుర్రగా ఉంటాడని ఒక బీదవాణ్ణి పెళ్ళిచేసుకుంది. పెళ్ళయిన క్షణం నుంచి ఆ ఇల్లరికపుటల్లుడిని చులకనగా మాట్లాడ్డం మొదలు పెట్టింది.
ఓ సాయంత్రం ఇంటికి తొరిగొచ్చేసరికి పెళ్ళాం ఒక కుక్కపిల్లతో హాజరయింది ఎదురుగా.
'బావుందా' అని అడిగితే బుర్రూపాడు.
"దీనికి కాళిదాసు అని పేరు పెడదామనుకున్నాను. మా అమ్మవద్దంది. అలాంటి మహాకవి పేరు ఈ కుక్కకు పెట్టడం ఆయన్ను అవమానించడం అవుతుందని చెప్పగానే మానేశాను. పోనీ, ముద్దుగా మీ పేరు పెడదామనిపించింది నాకు. కానీ వద్దన్నది మా అమ్మ."
"మీ అమ్మ తెలివిగలది. మంచి చెడూ ఆమెకు తెలుసు"
"అవును. కుక్కకు మీ పేరు పెడితే దాన్ని ముద్దుగా పిలవటం కుదరదేమో అంటోందామె."

"అమ్మా కథకుడంటే ఎవరు?" అనడిగింది అప్దేళ్ళ అమ్మాయి తల్లిని.
"ఉదాహరణకి మీ నాన్న. ఏమండీ ఎందుకింత ఆలస్యమయిందని అడిగాననుకో., ఏదో ఒక కథ చెప్తారు. అది నేను నమ్మడం లేదని అంటే వెంటనే ఇంకో కథ చెప్తారు. అలా చెప్పగలిగినవాళ్ళనే కథకులంటారు"

తల్లి ఇల్లు దులుపుతూ, కొడుకుని మందలించింది.
"ఒరే అబ్బాయ్ నీకు దుబారా ఖర్చులు ఎక్కువయి పోతున్నాయిరా"
"ఏం చేశానమ్మా?"
" ఆ మంటలార్పే మిషను కొనుక్కొచ్చావా లేదా?"
"అవును. వేసవికాలంలో ఇళ్ళు కాలిపోతుంటాయి కదా"
"సర్లే నువ్వు తెచ్చి ఎన్నాళ్ళయింది? రెండేళ్ళు దాటినా మనం దాన్ని ఒక్కసారయినా ఉపయోగించామా? దండగపనులు కాకపోతే ఏమిటి చెప్పు."

భీమాయమ్మగారు గున్న ఏనుగులా ఉంటుంది. ఆవిడకు లావు తగ్గాలని తాపత్రయం ఎంతమందినో సలహాలడిగింది. తలొక విధంగా చెప్పారు. గుర్రపు స్వారీ చేస్తే మంచిదన్న సలహా ఆవిడకు నచ్చింది. ఆర్నెల్లు పొద్దుట, సాయంత్రం ఏకధాటిగా అయిదు మైళ్ళ స్వారీ చేసి వచ్చేది. ఊరంతా ఈ సంగతి చెప్పుకుంటుండేవారు.

ఆవిడ భర్త దగ్గర ఒకాయన ఆ సంగతి ప్రస్తావించాడు.

"మీ ఆవిడ గుర్రపు స్వారీ చేస్తోందట ఫలితం ఏమైనా కనిపించిందా?"

"ఆ! గుర్రం బాగా చిక్కిపోయింది."

ఓ గాడిద మెడకు తాడుకట్టి బలవంతంగా ఈడ్చుకుపోతున్నాడు ఓ కుర్రాడు. అది ఓ పట్టాన కదలడంలేదు.

ఆ దారిన వెళుతున్న మిలిటరీ సిపాయి ఆ తంతు చూసి ఆ కుర్రాడిని ఉడికిద్దామని సరదాగా జోకువేశాడు.

"ఏంటోయ్ మీ తమ్ముణ్ణి అంత గట్టిగా పట్టుకున్నావు?"

"ఏం చెయ్యను. వదిలిపెడితే మిలటరీలో చేరిపోతానంటున్నాడు."

"ఇప్పుడు నువ్వింటికెళ్ళి మీ ఆవిడతో కొత్తకారు కొన్నానని చెపితే ఏమంటుంది?"

"ఏమండీ కాస్త నెమ్మదిగా డ్రైవ్ చెయ్యండి. అమ్మాయిలను చూడకుండా దృష్టి రోడ్డుమీదే ఉంచండి. ఎర్ర సిగ్నల్ లైటొస్తే వెంటనే ఆగిపొండి. పెట్రోల్ ధర మండిపోతోందిట. వెంటనే షెడ్డులో పెట్టేయండి" అంటుంది అంతే.

COMMENTS